మురుగు రానీయొద్దు.. నీట మునగొద్దు

-సిల్ట్ రిమూవల్ పనుల్లో హైడ్రా తలమునకలు
-క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త: అమీర్‌పేట్ వద్ద వరద ముప్పు నివారణకు హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. సంబంధిత శాఖల సహకారంతో పెద్దమొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాల్లో పర్యటించి సమస్య పరిష్కారానికి దిశా నిర్దేశం చేసిన విషయం విధితమే. ఈ క్రమంలోనే అమీర్‌పేట్‌తోపాటు కృష్ణానగర్‌లోని వరద ముప్పు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మరోసారి పర్యటించారు. వర్షాల సమయంలో వరద, నిత్యం మురుగు ముంచెత్తే ప్రాంతాలన్నిటినీ కలియదిరిగారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నాలాలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఉన్న అవకాశాలను చర్చించారు. ఇటీవల హైడ్రా వచ్చి పూడిక తీత పనులను చేపట్టాక పరిస్థితి కొంతమేర మెరుగుపడిందని.. ఈ పనులు కొనసాగించాలని కమిషనర్‌కు జ్ఞప్తి చేశారు. త్వరలోనే అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కమిషనర్ హామీ ఇచ్చారు. మురుగు ముంచెత్తే రహదారుల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. పూడిక తీత పనులకు సహకరించిన స్థానికులను కమిషనర్ అభినందించారు.

అమీర్‌పేట్‌లో పెద్దమొత్తంలో పూడిక తీత..

భారీ వర్షం పడినప్పుడల్లా.. నడుంలోతు వరద నీరు నిలవడానికి అమీర్పేటలోని మైత్రినగర్ (అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ కింద) చౌరస్తాలో భూగర్భ బాక్సు డ్రైన్లు పూడుకుపోవడమే కారణమని అక్కడి పరిస్థితిని గమనించిన కమిషనర్ భావించారు. జూబ్లీహిల్స్, గాయంత్రి హిల్స్, కృష్ణానగర్ ప్రాంతాల నుంచి సారథీస్టూడియో పక్కనుంచి వచ్చే కాలువతో పాటు.. యూసఫ్‌గూడ, మధురానగర్, శ్రీనివాస్ నగర్ వెస్ట్ నుంచి వచ్చే వరద కాలువలు కలిసి అమీర్పేట వద్ద రోడ్డు దాటుతున్నప్పుడు ఇబ్బందులను కూడా పరిశీలించారు. ఎగువ నుంచి భారీమొత్తంలో చెత్త కొట్టుకువచ్చి.. ఇక్కడ భూగర్భ బాక్సు డ్రైన్లు మూడుంటే రెండు పాక్షికంగా.. మూడోది మొత్తం పూడుకుపోవడాన్ని గమనించారు. శ్రీనివాసనగర్ వెస్టోబాక్సు డ్రైన్లను ఓపెన్ చేసి భారీమొత్తంలో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించారు. డ్రైన్ లైన్లకు భారీ మొత్తంలో అడ్డుపడిన పరుపులు, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు పనులను పర్యవేక్షించారు. అమీర్‌పేట్ ప్రధాన రహదారి కింద ఉన్న బాక్సు డ్రైన్లలో పూర్తిగా పూడుకుపోయిన లైనును కూడా క్లియర్ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

జూబ్లీహిల్స్ నుంచి అమీర్‌పేట్ వరకూ పర్యటన..

జూబ్లీహిల్స్, వెంకటగిరి, కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్గూడ, మధురానగర్, శ్రీనివాస్నగర్, శ్రీనగర్ కాలనీల మీదుగా సాగే వరద, మురుగు నీటి కాలువలను రంగనాథ్ పరిశీలించారు. కొన్ని చోట్ల 8 మీటర్ల లోతున్న కాలువలు ఆరేడు అడుగుల మేర పూడుకుపోవడాన్ని గమనించారు. కృష్ణా నగర్‌లో ప్రగతినగర్ వద్ద వరద కాలువలను మొత్తం పూడ్చేసి జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. పైన పేర్కొన్న ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పూడికను మొత్తం తొలగించిన తర్వాత వరద సమస్య చాలా వరకు తగ్గుతుందని తాము భావిస్తున్నామని.. లేని పక్షంలో అన్ని శాఖలతో సమావేశాన్ని నిర్వహించి.. ఇందులో స్థానికులను కూడా భాగస్వామ్యం చేసి.. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. కృష్ణకాంత్ పార్క్ లో ఉన్న చెరువులను కూడా విస్తరించి వరదను హోల్డ్ చేసే విధంగా తీర్చి దిద్దుతామని అన్నారు. వందేళ్ల వరకూ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ పర్యటన ఆద్యంతం స్థానికులు వెంట ఉండి సమస్యలను వివరించారు. ఈ ప్రాంతాల్లో పలుమార్లు కమిషనర్ పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ వార్త



నగరవాసులను ఆకట్టుకున్న పింక్ లెమనేడ్ ఎగ్జిబిషన్

పంజగుట్ట, ఆగస్ట్ 30 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలోని తాజ్‌డెక్కన్ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన పింక్ లెమనాడే ఎగ్జిబిషన్ నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు వందలాదిగా సందర్శకులు విచ్చేసి సంతృప్తిగా తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేశారు. దేశవిదేశీ కంపెనీల ప్రముఖ బ్రాండ్‌లు ఇక్కడ ఏర్పాటు చేయడంతో చిన్నారులు, మహిళలు పెద్దఎత్తున విచ్చేశారు. చిన్నారులకు కావలసిన దుస్తులతో పాటు ఇతర వస్తువులు ఇక్కడ లభించాయి. మహిళల దుస్తులు, జ్యూయలరీ, పాదరక్షకులు రకరకాలుగా లభించాయి. గిఫ్టింగ్ అండ్ స్టేషనరీ, జ్యూయలరీ, స్కిన్‌కేర్ అండ్ వెల్‌నెస్, ఎడిబిల్స్, ఫెస్టివ్ వేర్, కిడ్ వేర్, పార్టీ అండ్ అకేషన్ వేర్, యాక్టివ్ వేర్, స్లీప్‌వేర్ అండ్ ఇన్నర్ వేర్, ఉమెన్స్‌వేర్, ఫుట్‌వేర్ అండ్ యాక్సరీస్, టాయ్స్ అండ్ ఎడ్యుకేషన్, బెడ్ బాత్ అండ్ హోమ్ డెకార్, ఇన్‌ఫాంట్ అండ్ టాడ్‌లర్స్ తదితర రకాల వస్తువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఆట వస్తువులు తో వారి వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. నగర వాసులకు అత్యాధునిక దుస్తులు ముఖ్యంగా చిన్నారులకు, మహిళలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు పింక్ లెమనాడే నిర్వాహకురాలు అంకితా సంఘీ తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే దరలలో నగరవాసులకు నాణ్యమైన వస్తువులను అందుబాటులో ఉండే ధరలలో ఏర్పాటు చేయడంతో తమ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుందని ఆమె తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి స్టాళ్ళలో సందర్శకులు కిక్కిరిసిపోయి వస్తువులను కొనుగోలు చేశారు. నగరంలో ఈ మధ్య ఏర్పాటు చేసిన లగ్జరీ కిడ్స్ ఎగ్జిబిషన్‌లలో పింక్ లెమనాడే ప్రత్యేకమైందని పలువురు నగరవాసులు వ్యాఖ్యానించారు.

దాదాపుగా చిన్నారులకు సంబం ధించి ప్రత్యేకమైన 50 లేబుల్స్ ఇక్కడ ప్రదర్శ నలో పెట్టారు. పింక్ లెమనాడే సిక్స్త్ ఎడిషన్ పేరుతో ఏర్పాటయిన ఈ ఎగ్జిబిషన్‌కు ఉచిత ప్రవేశం కల్పించడంతో తల్లిదండ్రులు తమ చిన్నారులతో పెద్దఎత్తున తరలివచ్చారు.

బిసి అభ్యర్థికే జూబ్లీహిల్స్ టికెట్..!

-రేసులో నవీన్‌యాదవ్ ,బొంతు రామ్మోహన్
-పోటీ నుంచి తప్పుకున్న మహ్మద్ అజారుద్దీన్
-గవర్నర్ కోటా ఎమ్మెల్సీకి సిఫార్సు

హైదరాబాద్, ఆగస్టు 30,ప్రభాతవార్త: తెలంగాణలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అప్‌డేట్ వచ్చింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనే ప్రశ్నకు సమాధానం దాదాపు ఖరారైంది .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తాజాగా భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను సిఫార్సు చేయడం కూడా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ సిఫారసుతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ టికెట్ రేసులో ఉన్న అజారుద్దీన్ పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ కోసం మరో ఇద్దరు ప్రధాన అభ్యర్థులు నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ మిగిలారు. ప్రస్తుతం, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ నిర్ణయం మేరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని టికెట్ ఇవ్వాలని ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్‌లలో ఎవరు పార్టీ అభ్యర్థిగా ఉంటారనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది. ఇప్పుడు రేస్‌లో ముందుండేది నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్. బొంతు రామ్మోహన్.. మాజీ జీహెచ్ ఎంసీ మేయర్, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి పనుల్లో అనుభవం ఉంది. నవీన్ యాదవ్.. యువ నాయకుడు, ఎప్పటినుంచో స్థానిక సమస్యలపై పోరాటం చేస్తున్నారు. అంతేకాదు 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ నుంచి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇద్దరూ కూడా బీసీ వర్గానికి చెందినవారు. టీపీసీసీ బీసీలకు టికెట్ ఇవ్వాలని నిర్ణయించడంతో ఈ ఇద్దరిలో ఒకరిని అభ్యర్థిగా ఖరారు చేసే ఛాన్స్ ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. కానీ,ఈ ఉపఎన్నిక కాంగ్రెస్‌కు చాలా కీలకమని చెప్పవచ్చు.

ఎందుకంటే, రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఉపఎన్నిక ఇది. ఇక్కడి ఫలితం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మనోధైర్యాన్ని ప్రభావితం చేస్తుంది.

గణేష్ నిమజ్జనం సురక్షితంగా జరిగేలా చూడాలి

-అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశం
-నగర వ్యాప్తంగా ఏర్పాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలన

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా, ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా చూడాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు ఆదేశించారు. ఈమేరకు శనివారం అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, సంబంధిత ప్రభుత్వ శాఖలు, విభాగాల అధికారులతో కలిసి సనత్‌నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద తవ్విన కుంట, నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా బేబీ పాండ్, అమీర్‌పేట్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన పోర్టబుల్ పాండ్లను వాటి నాణ్యత ను ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రతా, శుభ్రత, స్మూత్ నిమజ్జన విధానాలను సమీక్షించారు. నిర్వహకులు, కమ్యూనిటీ నాయకులు, భద్రతా ఏజెన్సీల మధ్య సమన్వయంను కమిషనర్ సమీ క్షించారు. బారికేడింగ్, లైటింగ్, క్యూ లైన్‌లు, కంట్రోల్ రూం ఏర్పాట్లను పరిశీలించి నిమజ్జనం సజావుగా జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనం జరగాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశాలపై బహుముఖ వ్యూహంతో ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ప్రధాన నీటి వనరుల పై ఒత్తిడి తగ్గేలా చూడడం, ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసే ఉద్దేశ్యంతో భక్తులకు అందుబాటులో ఉండేలా నగర వ్యాప్తంగా 72 కృత్రిమ నిమజ్జన పాయింట్లు సిద్ధం చేశామన్నారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన పాయింట్ లలో 56,187 తాత్కాలిక లైట్లు, 309 మొబైల్ టాయిలెట్లు, బారికేడింగ్, త్రాగునీటి సదుపాయం, మైక్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిమల నిమజ్జనం వేగంగా, స్మూత్ గా జరిగేలా చూసేందుకు 134 స్టాటిక్ క్రేన్లు, అదనంగా 269 మొబైల్ క్రేన్లు వినియోగిస్తున్నామని చెప్పారు. 160 గణేష్ అసిస్టెన్స్ టీంలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అదనపు కమిషనర్ రఘుప్రసాద్ తదితరులు

రోడ్లు ఛిద్రం..జర భద్రం..

-భారీ వర్షాలకు ఛిద్రమైన రోడ్లతో వాహనదారులకు ఇక్కట్లు...

మినిస్టర్ రోడ్డు పక్క సందులో ఛిద్రమైన రోడ్డు

బేగంపేట ప్రధాన రోడ్డు లో మ్యాన్‌హోల్ కుంగిపోయిన ప్రాంతంలో చెక్కను అడ్డుగా పెట్టిన దృశ్యం.

బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరంలోని రోడ్లు ఛిద్రమయ్యాయి. దీంతో వాహనదారులకు రాకపోకలు నరక ప్రాయంగా మారాయి. ఏ రోడ్డు చూసినా నీటి ఉధృతికి కోసుకుపోయి గుంతలు ఏర్పడటంతో అవి వాహనదారులకు చింతలు కలిగిస్తున్నాయి. ప్రధానంగా నిత్యం అత్యంత రద్దీ ట్రాఫిక్ తో ఉండే సికింద్రాబాద్ బేగంపేట రోడ్డు, మినిస్టర్ రోడ్డు, సింధుకాలనీ నుంచి మినిస్టర్ రోడ్డుకు వెళ్లే రోడ్లతో పాటు పలు ప్రాంతాల్లోని రోడ్లు గోతుల మయంగా మారాయి. దీంతో నిత్యం ఈ మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతలు వాహనదారుల ఒళ్లు గుల్ల చేస్తుండటంతో పాటు సమయం కూడా వృధా అవుతుందని పలువురు వాహనదారులు వాపోతున్నారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే సికింద్రాబాద్ బేగంపేట పంజాగుట్ట రోడ్డులో రసూల్‌పురా జంక్షన్ సమీపం లోని ప్రధాన రోడ్డుపైన ఉన్న మ్యాన్ హోల్ ఒక్కసారిగా కిందికి దిగిపోవడంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతారన్న ఉద్దేశ్యంతో ఇక్కడ ప్రమాదం ఉందని తెలియజేసేందుకు స్థానికులు ఒక చెక్క ముక్కను ఆ మ్యాన్ హోల్‌లో అడ్డుగా పెట్టారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఈ మార్గంలో ఈ మ్యాన్ హోల్ గురించి సంబంధిత శాఖాధికారులు వెంటనే స్పందించకుంటే వాహనదారులు ప్రమాదానికి గురయ్యే ప్రమాదముంది. అలాగే సింధు కాలనీ నుంచి మినిస్టర్ రోడ్డు కిమ్స్ ఆస్పత్రికి వెళ్లే మార్గంలో ఉన్న రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి నీరు నిల్చి ఉండ టంతో ఆ మార్గం లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి వెళ్లే మార్గంలో కూడా రోడ్డుపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు చింతలు తెచ్చిపెడుతున్నాయని వాహనదారులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఈ గుంతలలో నీరు నిండిన సమయంలో అక్కడ ఉన్న గుంతలను గు ర్తించలేని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి వాహనదారుల చింతలను తీర్చాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

బాలాపూర్ గణేష్‌ను దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

బాలాపూర్ గణేషునికి పూజలు చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి: చిత్రంలో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు, అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలతో సంఘటిత శక్తి పెంపొందుతుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి అన్నారు. సుప్రసిద్ధ బాలాపూర్ గణనాథ మండపాన్ని శనివారం మధ్యాహ్నం ఆయన సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావుతో కలిసి బాలాపూర్‌కు విచ్చేసిన కేంద్ర మంత్రికి స్థానికుడైన తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజారులు కేంద్ర మంత్రికి పూర్ణకుంభంతో బాలాపూర్ స్వర్ణగిరి మండపంలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల తర్వాత బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు తదితరులను శాలువాలతో సన్మానించి మినీ గణేష్ లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత మండపం ఆవరణలో కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలతో దేశమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉందన్నారు. దీని వల్ల జాతి సంఘటిత శక్తి నిరూపితమవుతున్నదన్నారు. జాతి ఐక్యతను విచ్ఛిన్నకర శక్తులు దెబ్బ తీయడానికి చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులు యావత్ దేశ ప్రజలపై ఉండాలనీ అదే విధంగా ప్రధాని నరేంద్ర మోడికి మరింత శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రబిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి ఆలే భాస్కర్, బిజెవైఎం జాతీయ నాయకుడు బద్ధం మహిపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు గడ్డం వెంకటేష్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి, గుండె నాగార్జున, జోరల ప్రభాకర్, పెద్దింటి సుధాకర్, రామిడి శేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్, సంజయ్ ఘనాటే, కీసర గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్‌లకు ఆమోదం

మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త: నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ముఖ్యంగా ఎల్ బి నగర్ జోన్ హయాత్ నగర్ సర్కిల్ వార్డు నంబర్ 11 లో గల కుమ్మరి కుంట చెరువు నుండి రాఘవేంద్ర కాలనీ బస్ డిపో వరకు 600 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి టెండర్ పిలుచుటకు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం. సిఆర్ఎంపి రెండో దశలో 1142. 54 కిలోమీటర్లు రూ. 2828 కోట్లు వ్యయంతో (2025 నుంచి 2030) వరకు 5 ఏళ్ల వరకు పాత టర్న్కీ అండ్ కండిషన్ 5 ఏళ్ల పాటు జోన్ వారిగా ప్యాకేజీ తో చేపట్టేందుకు పెండింగ్ అప్రూవల్ తో ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు రివైజ్డ్ అంచనా వ్యయం మంజూరుకు అనుమతికి కమిటీ ఆమోదం. కూకట్ పల్లి సర్కిల్ వార్డు నెంబర్ 120 లోగల బాలానగర్ ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ ఏరిన నిర్వహణకు ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ పిలుచుటకు కమిటీ ఆమోదం. అలాగే ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ బేస్ ధర ప్రకారం ఏడాదికి రూ.1,35,550 రెంటల్ చార్జెస్ చెల్లించుటకు అనుమతిస్తూ ఆమోదం. చార్మినార్ జోన్, చార్మినార్ పాత బస్టాండ్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్ నిర్మాణానికి డిజైన్, బిల్డ్, ఫైనాన్స్ ఆపరేషన్ అండ్ ట్రాన్స్ఫర్ బేసిస్ ప్రకారంగా 15 సంవత్సరాలు, ఆ తర్వాత మరో 5 ఏళ్ల పాటు పెర్ఫార్మెన్స్ కండిషన్ ప్రకారంగా పెంచేందుకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం. ఈఈఎస్ఎల్ కాంట్రాక్ట్ ముగిసినందున, ఎక్స్టెన్షన్ అప్ ఇంట్రెస్ట్ సమగ్ర ఆపరేషన్, నిర్వహణ కాంట్రాక్ట్‌తో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎల్ఈడి వీధి లైట్స్, బాక్స్‌లు, ఎల్ ఈ డి లైట్లు, ప్యానెల్ పోల్ కేబుల్, పోల్ బాక్స్/ విండోలు యాక్సెసరీస్ పాత స్తంభాలు ఆపరేషన్ నిర్వహణతో పాటుగా అదనపు కొత్త ఎల్ఈ డి పిక్చర్స్, సిఎంఎస్ ఏర్పాటు రూ.897 కోట్ల రూపాయలు తో అంచనా తో సిఫార్సు చేయగా పరిపాలన అనుమతి తో పాటుగా టెండర్ పిలిచేందుకు సిఫార్సుకి కమిటీ ఆమోదం. జులై మాసానికి సంబంధించిన ఆదాయ వ్యయాల సమాచారాన్ని వివరించుట కమిటీ ఆమోదం.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

అలాగే మరో 4టేబుల్ ఐటెంలకు కమిటీ ఆమోదం తెలిపింది.

ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులతోపాటు జీహెచ్ ఎంసీ అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

పాతనగరంలో యుజి కేబుల్స్ ఏర్పాటు

-చార్మినార్ ఏడిఈ మక్సూద్

హుస్సేనీఆలంలో విద్యుత్ తీగలను పరిశీలిస్తున్న చార్మినార్ ఏడిఈ మక్సూద్

చార్మినార్,ఆగష్టు 30 ప్రభాతవార్త : శ్రీ గణేష్ నిమజ్జనం సందర్భంగా విద్యుత్ తీగలు తగలకుండ ప్రధాన రహదారులలో యుజి కేబుళ్లను ఏర్పాటు చేశామని చార్మినార్ ఏడిఈ మక్సూద్ తెలిపారు. హుస్సేనీఆలం, దూద్‌బౌలితో పాటు పలు ప్రాంతాలలో ఆయన శనివారం హుస్సేనీఆలం ఏఈ రాములు, విద్యుత్ సిబ్బందితో కలిసి రహదారులలోని క్రాస్ విద్యుత్ తీగలను తొలగించారు. ఈ సందర్భంగా చార్మినార్ ఏడిఈ మక్సూద్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి వెళ్ళే విగ్రహాలకు ఇబ్బందులు కలగకుండ కేబుల్ వైర్లు,నెట్ వైర్లను తొలగించామని,అదే విధంగా క్రాసింగ్ విద్యుత్ తీగులను తొలగించామని తెలిపారు. పాతబస్తీలోని చార్మినార్, శాలిబండ, నయాపూల్, కిల్వత్, పురానాపూల్, లాడ్‌బజార్ ప్రధాన రహదారులలో యుజి కేబుళ్లను ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు హుస్సేనీఆలం పోలీస్ అధికారులు,సిబ్బంది, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

గల్బవీధిలో మహాకాళ్ రూపంలో వినాయకుడు

గల్బవీధిలో ఏర్పాటు చేసిన మహాకాళ్ రూపంలో శ్రీ గణనాధుడు

చార్మినార్,ఆగస్టు 30 ప్రభాతవార్త : పాతబస్తీ గల్బవీధిలో అత్యంత వైభవంగా శ్రీ వినాయక నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. గల్బవీధి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నలభై ఐదు సంవత్సరాలు నుంచి ప్రతీ సంవత్సరం భారీ గణనాధుని విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు. ఈ ఏడాది మహాకాళ్ రూపంలో 26 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతీ రోజు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ వినాయకునికి పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాల కాంతులలో కనిపిస్తున్న శ్రీ విఘ్నేశ్వరుని ప్రతిమను భక్తులు ఎంతో ఆసక్తితో తిలకిస్తున్నారు.

గాంధేయవాదమే సమాజానికి మార్గదర్శకం

ప్రశంసాపత్రాలను అందజేసిన శారద, మల్యాద్రి, రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితర అతిథులు

రవీంద్రభారతి, ఆగస్టు 30 ప్రభాతవార్త : ప్రపంచవ్యాప్తం అశాంతి, మారణకాండ, ప్రజ్వరిల్లుతున్న హింసాకాండ, సామాజిక రుగ్మతలతో అట్టుడికిపోతున్న నేటితరణంలో గాంధేయవాదంతోనే వీటిని నియంత్రించగలదని, అదే సమాజానికి మార్గదర్శకమని వక్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో గాంధేయవాద ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద, ప్రముఖకవి అందెశ్రీ, మాజీ జడ్జి నేరెళ్ల మల్యాద్రి, నిర్వాహ సంస్థల ఛైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, గాంధేయవాద సంస్థ ప్రతినిధులు గాంధారి ప్రభాకర్, గోపాల్‌జీ, పావనిరెడ్డి, బండారు సుజాత శేఖర్ తదితరులు పాల్గొని బాపు బాట జగజ్జేయమని, అహింసా, శాంతి సద్భావన, మానవతావాదం వంటి అంశాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమ్మేళనం పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్న జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ దంపతులు

ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ఆర్‌వి.కర్ణన్, ప్రియాంక దంపతులు

హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త : ఖైరతాబాద్ మహాగణపతిని శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ దంపతులు దర్శించుకున్నారు. 69 అడుగులతో నిర్మించిన విశ్వ శాంతి మహాశక్తి గణపతికి ఆర్ వి కర్ణన్, ఆయన సతీమణి ఐఅండ్ పిఆర్ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంకలు సంయుక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడి వద్ద బారీకేడ్లు, క్యూలైన్‌లు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు మహాగణపతిని దర్శించుకునేందుకు వస్తున్నందున దర్శనం సజావుగా ,వేగంగా జరిగేలా చూడాలని నిర్వాహకులను, అధికారులకు సూచించారు.

ప్రతి నెల 4వ శనివారం క్రమం తప్పకుండా అన్నదానం

బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముత్యాల హన్మంత్‌రావ్

సంజీవరెడ్డి నగర్,ఆగస్టు 30 ప్రభాతవార్త: బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో ముత్యాల కృష్ణప్రేమ్‌కుమార్ ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రతి నెల చివరి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమంలో దాదాపు 600 మంది భక్తులకు పైగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మపోచమ్మ దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు ఎం.హన్మంతరావ్ ముఖ్య అతిథిగా పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. అదే విధంగా స్థానిక నాయకులు వనం శ్రీనివాస్, నెల్లూరు నారాయణ, పేపర్ మహేశ్ యాదవ్, పి. కుమార్, రంజిత్ గౌడ్, ఆర్.కెసత్యం,మోత్కుపల్లి శ్రీహరి, ముత్యాల సురేశ్, ముత్యాల శివ, ముత్యాల సాయినాథ్ పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చుడీబజార్‌లో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకునికి ఉత్సవ సమితి సలహాదారులు డాక్టర్ భగవంత్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. తతార్యక్రమంలో బిజెపి నాయకులు నటరాజ్ దావేదార్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ బాగ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లంబోధరునికి తెలంగాణ ఉద్యమనేత,గోషామహల్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆర్వీ మహేందర్‌కుమార్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

మణికొండలో మహిమాన్విత లంబోదరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు.

మణికొండ అల్కాపూర్ కాలనీలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ తదితరుల దృశ్యం.

బోయిన్‌పల్లిలో ప్రతిష్టించిన గణపతికి మండపాన్ని సందర్శించిన చేస్తున్న జంపన ప్రతాప్ తదితరులు

పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి

బోరబండ బంజారానగర్‌లో వినాయక మండపం పూజల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పీ.విష్ణువర్ధన్‌రెడ్డి.

ఆర్టీసిక్రాస్ రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో స్వామివారికి భస్మార్చన నిర్వహించిన దృశ్యం

వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పర్చాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు మెరుగు పర్చాలని,శిధిల దశలో ఉన్న పాఠశాల భవనాలను పునరుద్ధరించాలని,ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. శనివారం సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని రాణిగంజ్‌లో జీహెచ్ఎస్ ఆదెయ్య మెమోరియల్, కళాసీగూడా ప్రభుత్వ హైస్కూలు,పార్కులేన్ ప్రాథమిక పాఠశాల,నల్లగుట్ట న్యూ హైస్కూలు,ఆర్ పీ రోడ్డు ఆర్యసమాజ్ స్కూలు, ప్రభుత్వ పాఠశాలలకు కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి టాయ్‌లెట్ క్లీనింగ్ మిషన్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనితీరు మెరుగుకు చర్యలు చేపడుతున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 21నూతన స్కూలు భవనాలను నిర్మాణం చేసామన్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో హైదరాబాద్ నగరంలో కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా నూతన భవనాలను నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్లో సరైన నిధులు కేటాయించాలన్నారు. సమాజంలో విద్య యొక్క విలువ ప్రాముఖ్యత అపారమైనదని కేంద్ర మంత్రి అన్నారు. విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని,జ్ఞానాన్ని పెంచి వారిలో నైపుణ్యాభివృద్ధి చేసి నైతిక విలువలను నేర్పుతుందన్నారు. విద్య పేదరికాన్ని తొలగిస్తుందని,ఆలోచనా సామర్థ్యాలకు పదును పెడుతుందన్నారు. సామాజిక ఆర్థిక సిథతిని పెంచుతుంది. మన పట్ల సమాజంలో సానుకూలమైన మార్పులను తీసుకు వచ్చేందుకు దోహదపడుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పాఠాలు బోధించే శక్తి సామర్థ్యాలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉన్నాయన్నారు. ఈ దేశంలో మహాత్మాగాంధీ,అబ్దుల్ కలాం లాంటి ప్రముఖులు ,మహాను భావులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎదిగిన వారేనన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి తరం విధ్యార్థులు ఎదగాలని కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యను అభ్యసించిన విధ్యార్థులు



రాంగోపాల్‌పేట పాఠశాలలో టాయ్‌లెట్ క్లీనింగ్ మిషిన్‌ను అందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

పాఠశాలకు. ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు గొప్ప పేరు తీసుకు రావాలని కోరారు. విద్యాశాఖకు బడ్జెట్ ను కేటాయించాలన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో అనేకమైన ప్రభుత్వ శిధిల పాఠశాలలు ఉన్నాయన్నారు. వాటిలో మౌళిక వసతులు మెరుగు పర్చాలన్నారు. పాఠశాలల్లో మూత్ర శాలలు అసౌకర్యంగా ఉండటం వల్ల కొంత మంది విధ్యార్థినులు పాఠశాలలకు రాకుండా చదువు మానివేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అందుకోసం మూత్ర శాలలను శుభ్రం చేసే యంత్రాన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి మౌళిక వసతులు మెరుగు పర్చడంతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేయాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్,చీరె సత్యనారాయణ(శ్రీకాంత్) పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ఉన్న శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

రెజిమెంటల్ బజార్‌లో విద్యార్థులకు షూ,బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,ఆగస్టు 30 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మట్టిలో మాణిక్యాల వలే విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పోటీ పడాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. రెజిమెంటల్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎస్.జి.ఎఫ్.సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు,షూ, బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకుఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, బద్రినాథ్‌యాదవ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, నంది కంటిరవి, అరవింద్ యాదవ్, శేఖర్, శ్రీనాథ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ



పాతబస్తీలోని గణేష్ మండపాన్ని సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

యాకుత్‌పుర,ఆగష్టు 30 ప్రభాతవార్త : గణేష్ ఉత్సవాలు సందర్భంగా డి.జి.నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పాతబస్తీ దక్షిణ మండలం పరిధిలోని వినాయక విగ్రహాల మండపాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా భక్తులు,ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి స్నేహా మెహ్రా,ట్రాఫిక్ డిసిపి ఆర్.వెంకటేశ్వర్లు,మీర్‌చౌక్ ఏసిపి శ్యామ్ సుందర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

బాగ్‌లింగంపల్లి బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో న్యాయ వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి ఆగష్టు 30 ప్రభాతవార్త: న్యాయవ్యవస్థ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని వక్తలు పేర్కొన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో న్యాయ వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం జరిగింది. బాలాపూర్ లో ప్రభుత్వ పాఠశాల, ఇందిరా నగర్, కుర్మల్ గూడ , ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, షరీఫ్ నగర్, మల్లాపూర్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల ప్రజలకు న్యాయ పరంగా ఉన్నటువంటి సందేహాలను కళాశాల సిబ్బంది డాక్టర్ పద్మజా, డాక్టర్ శ్రీదేవి, సంతోష్ కుమార్, అంజలీనా, సుగంధిత, నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయ కళాశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకారాన్ని అందించినటువంటి కళాశాల యజమాన్యానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు

బండ్లగూడ జాగీర్‌లో వినాయకుడి పూజలు పాల్గొన్న గిరిధారి ఎగ్జిక్యూటివ్ పార్క్ నివాసితులు

మాలలకు మరో 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి : శ్రీకృష్ణ

సైఫాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఎస్సీలను ముక్కలుగా చేసి, ముఖ్యంగా మాలలను అన్ని రంగాలలో చంపే విధంగా ఓపెన్ కేటగిరిలో కూడా లేని రోస్టర్ పాయింట్ విధానాన్ని కొనసాగిస్తూ 26 కులాలకు కేవలం 5 శాతం రిజర్వేషన్‌లు కేటాయించిన ప్రభుత్వం మరో 5 శాతం రిజర్వేషన్‌లను కేటాయించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అగ్రకులాల ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లలో కలపాలని కోరారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాలలు తమ కంటే అడ్వాన్స్‌డ్ అని చెప్పారని, అందువల్ల ఈ అడుక్కునే 5 శాతం రిజర్వేషన్‌లు, రోస్టర్ పాయింట్ల కంటే ఈడబ్ల్యూఎస్‌లోనైనా కలపాలని కోరారు. మైనార్టి ప్రజలకు ఇచ్చే గౌరవం మాలలకు దక్కడం లేదని, ఇందుకు అగ్రకుల పార్టీలలో ఉన్న మాల ప్రజా

సమావేశంలో మాట్లాడుతున్న పబ్బతి శ్రీకృష్ణ

ప్రతినిధుల నిర్లక్ష్యమని, రానున్న ఎన్నికల్లో మాల ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం మాల వాడలకు, బస్తీలకు వస్తే చెప్పులతో దాడి చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు ఓట్లు వేయకుండా మాల యువత వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని, కోరారు. త్వరలో ఒక చైతన్య సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలి

బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: అకాల వర్షాలతో 20 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని, ఇళ్లు, వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉత్తర తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్ల రూపాయల గ్రాంట్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి బిఎల్పి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం వల్ల అకాల వర్షాలతో కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల,నిర్మల్ తదితర ఉత్తర తెలంగాణ జిల్లాల పరిదిలో దాదాపు 20 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని, ఇళ్లు , వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే

ప్రసంగిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్

20 వేల కోట్ల రూపాయల గ్రాంట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ దండి వెంకట్ చేశారు. అదేవిధంగా భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ లైన్లు యుద్ధ ప్రాతిపదికన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

కష్టపడి పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

అత్తాపూర్ ఆగస్టు30,ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ కంట్రోలర్ (ఆడిట్) గా విధులు నిర్వర్తిస్తున్న ఎం సుజాత, అసిస్టెంట్ కంట్రోలర్ (పెన్షన్) గా విధులు నిర్వర్తిస్తున్న హెచ్ రాజశ్రీ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిరువురిని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు. వీరు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వీరు తమ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విశ్వవిద్యాలయానికి సేవలు అందించారన్నారు. నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని రిజిస్ట్రార్ డాక్టర్ బి.ని.ద్తి విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ జాయింట్ రిజిస్ట్రార్ శివాజి, విశ్వవిద్యాలయం అధికా రులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సుజాత, రాజశ్రీ ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గణపతి మండపాల వద్ద అన్నదానం

చిక్కడపల్లి ఆగష్టు 30 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చిక్కడపల్లి తదితర ప్రాంతాలలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ మెంబర్ ఎ.వినయ్ కుమార్ శనివారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిక్కడపల్లితో పాటు పలు అపార్ట్మెంట్స్,కాలనీలు, బస్తీల్లో గణేష్ మండపం నిర్వాహకుల ఆహ్వానం మేరకు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు, స్థానికులు అన్నప్రసాదాన్ని అందచేసారు.

సెట్విన్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సత్కారం

పదవీ విరమణ చేసిన లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న సెట్విన్ ఎండి వేణుగోపాలరావు

చార్మినార్ ఆగస్టు 30 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోస్టులలో పని చేసి పదవీ విరమణ చేస్తున్న వారిని సత్కరించే కార్యక్రమం శనివారం జరిగింది. పురానీ హవేలీలోని సెట్విన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు హాజరై సంస్థ లో పనిచేసి పదవి విరమణ చేస్తున్న అటెండర్ లక్ష్మీనారాయణను సత్కరించారు. ఈ సందర్భంగా ఎండి కె.వేణుగోపాలరావు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు సంస్థకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాథన్, ట్రైనింగ్ ఇంచార్జి నవీన్ కుమార్, ఆసిఫ్ ఆలీ, చంద్రయ్య సంస్థలో పనిచేస్తున్న కోఆర్డినేటర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయవర్మకు ఈశ్వర పురస్కార ప్రదానం

టీవీ నటులు, రచయిత యు.సుబ్బరాయవర్మకు 'ఈశ్వర పురస్కారాన్ని ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: కిన్నెర ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో సినీ విజ్ఞానవిశారద ఎస్వీ.రామారావు 86వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు చంద్రమౌళీశ్వరరావు-కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం ప్రముఖ రంగస్థల, టీవీ నటులు, రచయిత యు.సుబ్బరాయవర్మకు 'ఈశ్వర పురస్కార-బహుకరణ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కలావేదికలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కోట్ల మనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు హాజరై పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపకుడు చిట్టెన్ రాజు, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, ప్రముఖ సినీ, నాటక రచయిత పి.రాజేంద్రప్రసాద్, ప్రముఖ నాటక రచయిత తులసి బాలకృష్ణ, ప్రముఖ రంగస్థల నటులు డి.రామకోటేశ్వరరావు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధన్వంతరి కేసు విషయంలో సహకరించిన సిసిఎస్‌కు ధన్యవాదాలు

సమావేశంలో మాట్లాడుతున్న గిరిప్రసాద్‌శర్మ

సైఫాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఈ నెల 29న ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్‌నేషనల్ సంస్థ కేసు విషయంలో నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు వెల్లడించిన తీర్పుపై ధన్వంతరి బాధితుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. ఇందుకు సహకరించిన నగర నేర పరిశోధన విభాగం (సిసిఎస్) పోలీసు ఉన్నతాధికారులకు, పోలీసులకు ఫోరం ధన్యవాదాలు తెలిపింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం అధ్యక్షుడు గిరిప్రసాద్‌శర్మ మాట్లాడుతూ ధన్వంతరి సంస్థ అధినేత కమలాకర్‌శర్మ 1500 మందికి అధిక వడ్డీపేరు మీద వందల కోట్ల రూపాయలు వసూలు చేశారని, బాధితులకు డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని ఆరోపించారు. ఈ విషయంపై సిసిఎస్‌లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పారు. పోలీసులు ఈ కేసును ఒక సవాల్‌గా తీసుకుని క్రిమినల్ కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. శుక్రవారం నాంపల్లి మెట్రోపాలిటన్ కోర్టు తుది తీర్పు ఉత్తర్వులను జారీ చేసిందని శర్మ వివరించారు. కమలాకరశర్మ ఆస్తులను విక్రయించి బాధితులకు అందించాలని తీర్పు ఇచ్చిందన్నారు. సిసిఎస్ ఈ కేసును స్వయం ప్రతిపత్తితో చేపట్టడం వల్ల విజయం సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బాధితులు ఎం.విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, రామచంద్రం, పద్మ, శ్రీనివాస్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి


సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్‌లో అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్లక సరిపడు నిధులు విడుదల చేయాలన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి పేద ప్రజల సొంతింటి కళను సాకారం చేయాలన్నారు. మారేడ్‌పల్లి న్యూ క్లబ్ స్థలాన్ని లీజ్ హోల్డ్ తొలగించి ఫ్రీహోల్డ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగాస్పందించినట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.

సమాజ సేవలో ముందున్న క్రైస్తవులను గుర్తించాలి

: మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావ్

క్రైస్తవ సదస్సులో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావ్,క్రైస్తవ సంఘాల పెద్దలు తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: క్రైస్తవుల్లోని పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి,సమాజాభివృద్ధికి క్రైస్తవ సంఘాలు పాటుపడుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావ్, సెయింట్ మేరీస్ రిహాబిలేషన్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.రావ్, రాష్ట్ర క్రైస్తవ ఫైనాన్స్‌కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌లు తెలిపారు. శనివారం సికింద్రాబాద్ క్లాక్ టవర్ సమీపంలోని సిఎస్ఐ వెస్లీ చర్చిలో నిర్వహించిన క్రిస్టియన్ మైనార్టీ ఆత్మీయ సమ్మేళన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని ఎన్నికల ముందు క్రైస్తవ మత పెద్దలు ఆహ్వానించగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్య మంత్రి పీఠాన్ని అధిరోహిస్తారని చెప్పారని, అదే నిజమైందని తెలిపారు. ఈ సందర్భంగా సిఎస్ఐ తెలంగాణ అధిపతి రూబెన్ మార్క్ దక్షిణ భారత అధిపతిగా నియమితులైన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిషప్‌లు జాన్ గొల్లపల్లి, అలెక్స్,బాప్టిస్ట్ చర్చి అసోసియేషన్ అధ్యక్షుడు సి ల్వేస్టర్, పెంథకోస్ట్ చర్చిల అధిపతి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు మన ప్రతిభను పెంచుతాయి

- బండ్లగూడ జాగీర్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చెస్ పోటీలను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర.

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త : భారత లెజెండరీ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా చేస్తున్న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని ఉద్యోగులు, సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉద్యోగులు విజయం కోసం పోటాపోటీగా తలపడ్డారు. టగ్గాఫర్, చెస్ తదితర పోటీలలో ప్రతిభను కనబరిచారు. విజేతలకు కమీషనర్ శరత్‌చంద్ర బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల వలన మనలో అలసత్వం దూరం అవుతుందని, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డే తత్వం పెరుగుతుందని, గెలుపు-ఓటములను సమానంగా తీసుకునే గుణం పెరుగుతుందన్నారు. నిత్యం ఆటలు ఆడే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. చేస్తున్న పనుల వలన వచ్చిన అలసట అంతా ఆటలతో కనుమరుగై, నూతనోత్తేజం మనలోకి వస్తుందని కమీషనర్ శరత్‌చంద్ర తెలిపారు.

ప్రీప్రైమరీ పాఠశాల ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

- గండిపేట ఎంఇఓ సునీల్ కుమార్

నార్సింగి, ఆగస్టు 30 ప్రభాతవార్త :

ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రీప్రైమరీ తరగతులు నిర్వహిస్తుందని గండిపేట ఎంఇఓ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గండిపేట మండలంలోని కిస్మత్‌పూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో, కోకాపేట మండల పరిషత్ పాఠశాలల్లో రెండు ఇన్‌స్ట్రక్టర్, రెండు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ పూర్తి చేసి ఉండాలని, అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు 06.ఆగస్టు2025 లోపు తమ దరఖాస్తు పత్రంను ఎఇఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ప్రీప్రైమరీ పాఠశాలల్లో 4.సంవత్సరాల పైబడ్డ పిల్లలను చేర్పించడం జరుగుతుందని ఎంఇఓ సునీల్ కుమార్ వివరించారు.

ఆర్టీసీలో యూనియన్‌ల పునరుద్ధరణ వెంటనే చేపట్టాలి

-ఆర్టీసీ టీంఎయూ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి

ప్రసంగిస్తున్న ఆర్టీసీ టీంఎయూ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్ రెడ్డి

చిక్కడపల్లి ఆగష్టు 30 ప్రభాతవార్త:

ఆర్టీసీలో యూనియన్ ల పునరుద్ధరణ వెంటనే చేయడంతో అసంపూర్తిగా మిగిలిపోయిన విలీన ప్రక్రియపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం జరిగిన ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో థామస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మికులకు రావలసిన 2021 వేతన సవరణ ఇవ్వాలన్నారు. పని భారంతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, అపరిస్కృతంగా ఉన్నటువంటి ఆర్థిక సమస్యలు, ఆర్టీసీ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరాసక్త వైఖరి, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మరియు కార్మిక సమస్యలపై బలమైన పోరాటానికి యూనియన్ స్థాయీ కమిటీల నిర్మాణం గురించి చర్చించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.కమలాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్ ల నుండి ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. కార్మిక సమస్యలపై రాష్ట్రవ్యాప్త పోరాటాలు చేయాలని, ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గా జేఏసీ ఏర్పాటుకు కృషి చేయాలని, అన్ని స్థాయి కమిటీలను వెంటనే పునర్నిర్మాణం చేయాలని, అన్ని కమిటీలలో పనిచేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్టీసీలో థర్డ్ పార్టీ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కన్సాల్డేటెడ్ పేరు మీద నియామకాలను ఆపివేయాలని, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు నిర్వహణ ఆర్టీసీని చెయ్యాలని, ప్రతినెల సిబ్బంది రిటైర్ అవుతున్నా, నియామకాలు చేపట్టకుండా పెంచిన పనిభారాన్ని కార్మిక చట్టాల ప్రకారం సవరించాలని సమావేశం అభిప్రాయపడింది. హైదరాబాద్ నుండి కరీంనగర్ కు వర్క్ షాప్ ల తరలింపును తక్షణం విరమించుకోవాలని సమావేశం తీర్మానించింది.

టెలివిజన్ చానల్స్ వ్యాఖ్యాతలు భాషను పదును పెట్టుకోవాలి : విజయబాబు

పురస్కారాలు ప్రదానం చేస్తున్న అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు పి విజయబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: టెలివిజన్ చానల్స్ వ్యాఖ్యాతలు నిరంతరం తెలుగు భాష పై పదను పెట్టుకోవాలి అని ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు పి విజయబాబు అన్నారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో వివిధ టివి ఛానెల్స్ వ్యాఖ్యాతలకు పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి వివి.రాఘవరెడ్డి నిర్వహణలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయబాబు, రస మయి సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఏం కె రాము, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, కళా పోషకులు వెంకటరావు తదితరులు తో కలిసి దూరదర్శన పవన్ కుమార్, టి వి 9 గాయత్రి, ఎన్ టి వి స్వర్ణ ప్రియ,సాక్షి కార్తీక్ టి వి 5 రాచెల్, ఏ బి ఎన్ యామిని, టి న్యూస్ నిక్షత్ 10టీవీ మాధవీ, వనిత టి వి శృతి తదితరులకు అవార్డ్స్ ప్రదానం చేసి మాట్లాడారు. తెలుగు భాష లో ప్రతి పదం ఉచ్చారణ లో అర్థం ఉంటుందని, దీనిని గ్రహించి గళం కళా కారులు అనబడే యాంకర్స్ పెదాలతో కాకుండా హృదయం నుంచి పదాలు పలకాలన్నారు. డాక్టర్ రాము తమ అభినందనలు తెలిపారు. పారిశ్రామికవేత్త చల్ల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభలో హనుమంత రావు, హమీద్ తదితరులు పాల్గొనగా సంస్థ కార్యదర్శి రాఘవ రెడ్డి నివేదిక సమర్పించారు. బుర్రా మోహన కృష్ణ వ్యాఖ్యానం లో రేణుక ప్రభాకర్ శిష్య బృందం కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు.

ఉద్యోగులు ప్రజా సేవలకు అంకితం : ప్రకాశ్‌రెడ్డి

పదవీ విరమణ చేస్తున్న దుద్దిళ్ల శ్రీపద్ రావ్‌ను సత్కరిస్తున్న ట్రేడ్ కౌన్సిల్ చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీనుబాబు తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికే తప్పా ప్రజా జీవితానికి కాదని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కౌన్సిల్ చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబులు తెలిపారు. బోయిన్‌పల్లిలోని కేంద్రియ విద్యాలయ ఏ.ఎఫ్.ఎస్‌లో ఎకనామిక్స్‌పిజీటీగా పనిచేసిన దుద్దిళ్ల శ్రీపద్ రావు పదవీ విరమణ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కేంద్రియ విద్యాలయం సంస్తాన్‌లో 35 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన శ్రీపద్ రావు సేవలు అమోగమన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్రియ విద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, బంధువులు, ఆత్మీయులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్ రావ్, కేశవ రావ్, హెడ్ మాస్టర్ మంజూల తదితరులు పాల్గొన్నారు.

జిఎొ నెంబరు 99ని రద్దు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డా.మందాల భాస్కర్

సైఫాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం జిఎొ నెంబరు 99ని రద్దుచేసి ఎస్సీలోని 58 ఉప కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఎసి ఛైర్మన్ డా. మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ ఛైర్మన్ బేర బాలకిషన్ డిమాండ్ చేశారు. వర్గీకరణలోని గ్రూప్-3కి తక్షణమే రోస్టర్ 22ను మార్చాలని కోరారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను ఏ మాత్రం పాటించకుండా ఏకపక్షంగా షమీమ్ అక్తర్ నివేదికతో సిఎం రేవంత్‌రెడ్డి చేసిన తప్పిదం వల్ల 58 ఉపకులాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రోస్టర్ విధానాన్ని సవరించాలని మాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు సిఎంపై వత్తిడి తీసుకురావాలని, లేకపోతే వారిని నియోజకవర్గాల్లో తిరగనీయబోమని హెచ్చరించారు. ఇప్పటికే కొంత మంది అధికార, ప్రతిపక్ష నేతలకు వినతి పత్రాలను సమర్పించామన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది మాలలకు విద్యా, ఉద్యోగ, ఉపాధిలో రంగాలలో రోస్టర్ విధానం అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఏం చెప్పింది?షమీమ్ అక్తర్ ఎం చెప్పారో? రేవంత్‌రెడ్డి బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు.

హాథీరాంజీ బాబా మఠం ఆస్తులను కాపాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్

సైఫాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన తిరుమలలోని హాథీరాంజీ బాబా మఠం ఆస్తులను కాపాడాలని, మఠం పునర్‌నిర్మాణం చేపట్టాలని భారత్ బంజారా ఎపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎపి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేయడం జరిగిందని మాజీ ఎంపి రవీంద్రనాయక్, భారత్ బంజారా ఛైర్మన్ జగన్ నాయక్ తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మఠంకు కోట్లాది రూపాయలు విలువగల వేల ఎకరాల భూములు ఉన్నాయని, అంతేకాకుండా బంగారం, వజ్రవైడుర్యాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నాయని, వీటిని దుర్వినియోగం కాకుండా ఎపి ప్రభుత్వం కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని భూములన కబ్జాదారులు అక్రమించుకున్నారని, వాటిని కాపాడాలని, లేకపోతే బంజారాల మనోభావాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీ, బంజారా, సుగాలీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎంపి సోయం బాబురావు కోర్టుకు వెళ్ళాడాన్ని వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం డబ్బుల కోసమే వారు నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.

'విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు' పుస్తకం నేటి సమాజానికి అవసరం

'విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పద్మభూషణ్ డాక్టర్ కెఐ.వరప్రసాద్‌రెడ్డి

చిక్కడపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

'విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు' పుస్తకం నేటి సమాజానికి ఉపయోగపడే విధంగా రూపొందించడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త, శాంత బయోటెక్నిక్స్ అధినేత, పద్మభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ప్రముఖ రచయిత్రి డాక్టర్ నిర్మల లక్కరాజు రచన రూపకల్పన చేసిన 'విశ్వ నియమాలు విశ్వ రహస్యాలు' పుస్తకావిష్కరణ సభ శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వరప్రసాద్‌రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి సతీమణి వసంత, కొండపల్లి నరసింహారావు, ఐఐటి సైంటిస్ట్ డాక్టర్ కొమ్ము నాగయ్య తదితరులు పాల్గొన్నారు. వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకము ఈనాటి జనరేషన్ కి ఉపయోగపడేటట్టుగా వారి జీవితానికి మార్గదర్శకం అవుతుందన్నారు. రేపటి భావితరానికి అత్యంత ఉపయోగాలు ఉన్నటువంటి పుస్తకం అని కొనియాడారు. డాక్టర్ కొమ్ము నాగయ్య మాట్లాడుతూ సైన్స్ పరంగా ఇది చాలా ఉత్తమమైన పుస్తకం అని, ప్రతి ఒక్కరు చదివి తీరాల్సిన పుస్తకం అన్నారు. కొండపల్లి నరసింహ రావు మాట్లాడుతూ విశ్వ నియమాలను ప్రచారం చేస్తూ తన జీవితానికి సార్థకత కల్పిస్తున్న లక్కరాజు నిర్మలను ఆశీర్వదించారు. విశ్వ నియమాలను చదువుకొని విశ్వ రహస్యాలను తెలుసుకొని తమ జీవితాలను బాగు చేసుకోవాలని అందరికీ విన్నవించారు.

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ను సన్మానించిన వాసవి సేవా సంఘం ప్రతినిధులు

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ను సన్మానిస్తున్న వాసవి సేవా సంఘం ప్రతినిధులు చొల్లేటి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్,ఆగస్టు 30 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ను శనివారం వాసవి సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మాజీ ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి శ్రీసుబ్రమణ్య స్వామి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డుమెంబర్ చొల్లేటి రమేశ్,వాసవి సేవా కేంద్రం అధ్యక్షులు కె.రమేశ్, గౌరి శెట్టి వెంకటేశ్వర్‌రావ్,నాచం ప్రభాకర్, ఎల్లూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


1వ వార్డ క్రిష్ణారెడ్డి కాలనీలో గణనాథుడికి పూజలు చేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్,బోర్డు మెంబర్ బానుక నర్మద తదితరులు

నిమజ్జన వేడుకలకు విద్యుత్‌శాఖ సిద్ధం

-గ్రేటర్ వ్యాప్తంగా 68 ప్రత్యేక కంట్రోల్ రూంలు
-అదనపు లోడ్ తట్టుకునేలా 104 డిటిఆర్‌ల ఏర్పాటు
-101 సబ్‌డివిజన్ స్థాయి టీంలతో నిరంతర పర్యవేక్షణ
-టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

హైదరాబాద్, ఆగస్ట్ 30,ప్రభాతవార్త:

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఈ నెల 6వ తేదీన నిర్వహించే గణేష్ విగ్రహాల శోభాయాత్ర మరియు నిమజ్జన కార్యక్రమం విద్యుత్ భద్రతా పరంగా సురక్షితంగా, సజావుగా జరిగేందుకు గాను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తగు ఏర్పాట్లు చేసిందని, సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతెలిపారు.ఈమేరకు శనివారం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జోనల్ చీఫ్ ఇంజినీర్లతో, సూపరింటెండింగ్ ఇంజినీర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.పెద్ద విగ్రహాలు ప్రతిష్టించిన మండపాలను, ఆ విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే వీధులను, రహదా రులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, రోడ్ క్రాసింగ్ లు, వదులుగా నున్న తీగలు సరి చేయటం, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఎర్తింగ్, అవరమైన చోట ఇన్సులేషన్ ఏర్పాటు, ఇనుప స్తంభాలు, ఫ్యూజ్ బాక్సులు వున్నచోట పైపులు, ప్లాస్టిక్ షీట్ల ఏర్పాటు చేయడం వంటి పనులు పూర్తి చేసినట్టు అధికారులు సీఎండీకి తెలియజేసారు. దీనికి తోడు ప్రతి సెక్షన్ పరిధిలో నిరంతరం అందుబాటులో వుండే విధంగా షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. గ్రేట ర్‌లో వివిధ విభాగాలైన ఆపరేషన్, లైన్స్, సిబిడి లకు చెంది న 101 సబ్ డివిజన్ స్థాయి టీం లకు తోడు ఇతర విభాగా లకు చెందిన అధికారులు సిబ్బంది కూడా విధులు నిర్వహిం చేలా ఆదేశాలు జారీ చేశారు. మేడ్చల్ జోన్ పరిధిలో 71 నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేకంగా 31 కంట్రోల్ రూమ్స్, అదనంగా 43 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసారు. రంగారెడ్డి జోన్ పరిధిలో 29 నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేకంగా 25 కంట్రోల్ రూమ్స్, అదనంగా 22 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసారు. మెట్రో జోన్ పరిధిలో 10 నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేకంగా 12 కంట్రోల్ రూమ్స్, అదనంగా 39 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసారు. ఈ నేపథ్యంలో, విద్యుత్ అధికారులు పెద్ద విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే మార్గాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రధానంగా విద్యుత్ భద్రత పై దృష్టి సారించాలని, శోభాయాత్రలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా ఉండేందుకు నిత్యం అప్రమతంగా ఉండాలని సీఎండీ ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నిర్వహించే నిమజ్జన కార్యక్రమంలో విద్యుత్ సరఫరా తీరుతన్నులను పర్యవేక్షించడానికి, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకునేందుకు సంస్థ డైరెక్టర్‌లను, చీఫ్ ఇంజినీర్లను ఇంచార్జిలుగా నియమిస్తున్నామని సీఎండీ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు శివాజీ, డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, మేడ్చల్ జోన్ చీఫ్ ఇంజినీర్ కామేష్, రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజినీర్ పాండ్య, మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్ తదితర పాల్గొన్నారు.

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు రూ2.29లక్షల విరాళం

,ప్రభుత్వ మహిళా కళాశాలకు విరాళం అందిస్తున్న లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320సభ్యులు.

బేగంపేట ఆగస్టు 30,ప్రభాతవార్త

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320బి రూ2.29లక్షల రూపాయలను విరాళంగా అందజేసింది.ఈ నిధులతో కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌కు కావాల్సిన 30టేబుళ్లు,30కుర్చీలు కొనుగోలు చేయనున్నారు.ఇటీవల కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసారు.కళాశాలలో ఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని ల్యాబ్‌లో కుర్చీలు,టేబుళ్ల కొనుగోలు కోసం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320బి రూ 2.29లక్షలు విరాళంగా అందజేయడం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి అన్నారు.ఇది కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న 4,500మంది విద్యార్థినులకు ఎంతో మేలు చేస్తుందని,కళాశాల తరుపున లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320కి కృతజ్ఞతలు తెలియజేసారు.లయన్స్‌క్లబ్ తరుపున విరాళాన్ని డిస్ట్రిక్ట

భక్తులకు అన్నప్రసాద వితరణ

-అతిథులుగా పాల్గొన్న తీన్మార్ మల్లన్న, అజయ్ యాదవ్

ఏబీఎన్ న్యూస్ హాస్పిటల్‌లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు

మేడిపల్లి , ఆగస్టు 30 ప్రభాతవార్త ; ఉప్పల్ డిపో దగ్గర ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం నిర్వహించారు. ఖిఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, సీఐ మక్బూల్ జానీ, బండి యాదగిరి గౌడ్, బండి శ్రీరాములు, దర్గా దయాకర్ రెడ్డి, బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, కోత సాయి తేజ్ గౌడ్, పైళ్ళ సుధీప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ మ్యానేజింగ్ డైరెక్టర్ డా. కె. అనిల్ కుమార్, చైర్మన్ డా. బాలకృష్ణ మాట్లాడుతూ... వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, సమాజ సేవలో భాగంగా ఏబి న్యూ లైఫ్ హాస్పిటల్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వినాయక నవరాత్రి ఉత్సవాలు భాగంగా సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, శరత్ గౌడ్, దినేష్, మచ్చ గిరి గౌడ్, శేషు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రవీణ్, శ్రీహరి, భరత్, హేష్, శ్రీకాంత్ రెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయం : మురళీకృష్ణ

పదవి విరమణ చేసిన మర్రి రవీందర్ రెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

మలక్ పేట ,ఆగస్టు 30, ప్రభాతవార్త: అంకితభావంతో సమర్థవంతంగా విధులు నిర్వహించడం అభినందనీయమని చంచల్ గూడ ప్రభుత్వ ముద్రణాలయం కమిషనర్ పీఏ మురళీకృష్ణ, ఇన్చార్జి డిజిఎం బాలకృష్ణ లు పేర్కొన్నారు. చంచల్ గూడ ప్రభుత్వ ముద్రణాలయం కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి మర్రి రవీందర్ రెడ్డి పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో మర్రి రవీందర్ రెడ్డి కి వారు పుష్పగుచ్చలానుఅందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పలువురు అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. శ్రీనివాసరావు, చక్రధర్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

పదవీ విరమణ పెదవి విరమణ కాదు : డాక్టర్ విజయభాస్కర్

సమావేశంలో ప్రసంగిస్తున్న విజయ భాస్కర్

మలక్ పేట,ఆగస్టు 30, ప్రభాతవార్త: పదవీ విరమణ పెదవి విరమణ కాదని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.విజయ భాస్కర్ అన్నారు. శనివారం చాదర్ ఘాట్ లోని ఆజం ఫంక్షన్ హాల్ లో మహ్మద్ మసూద్ అహ్మద్ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ఆంక్షలు ఏమి ఉండవని సమాజ సేవలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.పదవి విరమణ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే వచ్చేటట్లు చూడాలని విద్యా శాఖాధికారులను కోరారు. బహదూర్ పుర మండల డిప్యూటీ ఎడ్యూకేషనల్ ఆఫీసర్ పోమిలయ నాయక్ ఆత్మీయ అత్మీయ అతిథి గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పూర్వ హోంశాఖ మంత్రి మహ్మద్ అలీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు భుజంగరావు, నర్సింగ్ రావు,రవిందర్, డాక్టర్.శ్రీవాటి శ్రీనాథ్, అంజయ్య, రాంబాబు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జ్ఞాన్ దిప్ టవర్స్‌లో కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ జగన్నాథ్ రెడ్డి, అధ్యక్షులు ఫణి శర్మ, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు తదితరులు

మలక్ పేట ,ఆగస్టు 30, ప్రభాతవార్త: ముసారాంబాగ్ జ్ఞాన్ దిప్ టవర్స్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని చైర్మన్ జగన్నాథ్ రెడ్డి, అధ్యక్షులు ఫణి శర్మ, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి సురేష్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ,విశ్వనాథ్ ,శ్రీనివాస్ కుమార్, హరినాథ్, లక్ష్మణ్, భరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి పూజలో కార్పొరేటర్

మల్కాజిగిరి ఆగస్టు30,ప్రభాతవార్త : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రశాంత్ నగర్ మంజు శంకర అపార్ట్ మెంట్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు,కాలనీ వాసులు సుబ్రమణ్యం, రామకృష్ణ,జయ ప్రకాష్,ఆర్ వి ప్రసాద్,స్వామి,అశోక్,చంద్రశేఖర్,మారియో,శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు విద్యార్థులు బానిసలు కావద్దు

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: సెల్‌ఫోన్లకు, సోషల్ మీడియాకు విద్యార్థులు బానిసలు కావద్దని ప్రముఖ విద్యావేత్త వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్‌లోనున్న న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం కనుల పండువగా జరిగాయి. కాలేజీ ఛైర్మన్ డాక్టర్ జగన్మోహన్‌రావు, సెక్రటరీ డాక్టర్ పాండు రమావత్, డైరెక్టర్లు నాగేంద్ర, లక్పతి నాయక్, బాలాజీల ఆధ్వర్యంలో మాస్టర్స్ కన్ ఫ్లూయెన్స్-2025 పేరిట స్థానిక బడంగ్‌పేట్‌లోని తిరుమల గార్డెన్స్ ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్య అతిథులు జి.వేణుగోపాల్‌రెడ్డి, సక్సెస్ గ్రూప్ ఆఫ్ కాలేజీస్ ఛైర్మన్ డాక్టర్ పార్థసారథి, ఇన్స్‌పెక్టర్ వి.ప్రదీప్‌కుమార్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్లను, సోషల్ మీడియాను విజ్ఞాన సముపార్జనకే ఉపయోగించాలే తప్ప వాటికి బానిసలై అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. మరో ముఖ్య అతిథిగా డాక్టర్ పార్థసారథి ప్రసంగిస్తూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తు జీవితాలను చిత్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. చదువుపై దృష్టి సారించి జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు. ఇన్స్‌పెక్టర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్ గేమ్స్,

ప్రతిభ కనబరచిన న్యూ మాస్టర్ మైండ్స్ విద్యార్థులకు పురస్కారాలను అందజేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

బెట్టింగ్ యాప్స్, పోక్సో కేసుల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. టెక్నాలజీని విజ్ఞానికే ఉపయోగించాలని ఆయన కోరారు. అనంతరం జెఇఇ, నీట్, ఇఎపిసిఇటి, ఐఐటి, నిట్, ట్రిబుల్ ఐటి, ఎంబిబిఎస్‌లలో సీట్లు సాధించిన మాస్టర్ మైండ్స్ విద్యార్థులకు అకాడెమిక్ అచీవ్‌మెంట్ అవార్డులు, సిఎ ఫౌండేషన్ లో ఉత్తీర్ణులైన వారికి పురస్కారాలు అదే విధంగా క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. కాగా ఫ్రెషర్స్ డే సందర్భంగా కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు శ్రీనివాస్‌రెడ్డి, నవనీత, హెడ్స్ శ్రీధర్‌రెడ్డి, సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణమూర్తి సేవలు మరువలేనివి : చైర్మన్ చెకొలేకర్ లక్ష్మీ

మలక్ పేట ,ఆగస్టు 30, ప్రభాతవార్త: హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో విధులు నిర్వహించిన వర్క్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి సేవలు మరువలేనివని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్ మస్రత్ సుల్తానా లు పేర్కొన్నారు. శనివారం మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ కార్యాలయంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫుల్ అడిషనల్ చార్జ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి చిలక నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ లో వర్క్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి పదవి విరమణ కార్యక్రమానికి చైర్మన్ చేకోలేకర్ లక్ష్మి, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్ మస్రత్ సుల్తానా లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇన్చార్జ్ ఎస్జిఎస్ చిలక నరసింహారెడ్డి తో కలిసి కృష్ణమూర్తికి పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి రిటైర్మెంట్ బెనిఫిట్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి మార్కెట్ అభివృద్ధికి

పదవి విరమణ చేస్తున్న వర్క్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెక్కును అందజేస్తున్న చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎస్జీఎస్ చిలక నరసింహారెడ్డి, డైరెక్టర్ మస్రత్ సుల్తానా తదితరులు

ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని పేర్కొన్నారు. కృష్ణమూర్తి సేవలను భవిష్యత్తులో ఉపయోగించుకుంటామని ఇన్చార్జి ఎస్ జి ఎస్ చిలక నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి మూకరం, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, అధికారులు పుష్ప, మాధురి, పవన్ పాల్గొన్నారు.

కాలనీలోని గేట్లను తొలగించడానికి వచ్చిన అధికారులు

- అడ్డుకున్న సంక్షేమ సంఘం సభ్యులు

సైదాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: న్యాయస్థానం ఆదేశాలు ఉన్నాయంటూ ఐఎస్ సదన్ డివిజన్ సరస్వతి నగర్‌లోని గేట్లను తొలగించడానికి జెసిబితో వచ్చిన జిహెచ్ఎంసి అధికారులను కాలనీ సంక్షేమ సభ్యులు అడ్డుకున్నారు. న్యాయస్థానం తీర్పు కాపిని తమకు ఇవ్వాలని అధికారులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రశ్నించారు. అయితే న్యాయస్థానం తీర్పు కాపి తమ వద్ద లేదని, కాలనీలోని గేట్ల విషయంలో ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించారని, కోర్టు ఆదేశాల మేరకే తాము రావడం జరిగిందని అధికారులు చెప్పారు. అయితే కోర్టు తీర్పు కాపి తమకు చూపాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు స్పష్టం చేయడంతో అధికారులు వెనుదిరిగారు.

పోలీసుల సూచన మేరకే ఏర్పాటు చేసుకున్నాం..

కాలనీలో గతంలో చైన్ స్నాచింగ్స్, దొంగతనాలు నివారించడానికి పోలీసుల సలహా మేరకే తాము గేట్లు, సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ప్రారంభోత్సవానికి అప్పటి పోలీసులు అధికారులు సైతం రావడం జరిగిందని సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. కాలనీ

సరస్వతినగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

వాసుల భద్రత దృష్ట్యా కొన్ని రోడ్లలో మాత్రమే గేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, మిగతా రోడ్లలో ఎలాంటి గేట్లు లేవని, గేట్ల వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.చెన్నారెడ్డి, కోశాధికారి సిహెచ్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జి.నర్సింహారెడ్డి, లీగల్ అడ్వయిజర్ జి.బి.రుషికేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు బుస్స శ్రీనివాస్, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవన్స్ వివేకానంద కళాశాలలో సైన్స్ ఫెయిర్

నేరెడ్ మెట్,సైనిక్పురి, ఆగస్టు 30: ప్రభాతవార్త విద్యార్థుల్లో శాస్త్రీయ చింతనను పెంపొందించడం, జీవ విజ్ఞానశాఖలో ఉన్న విభిన్న అవకాశాలను పరిచయం చేయడం లక్ష్యంగా భవన్స్ వివేకానంద కళాశాల ఆఫ్ సైన్స్, హ్యూమానిటీస్ అండ్ కామర్స్ బయోరసాయనశాస్త్రం మరియు పోషకాహారశాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 28 నుండి 30 వరకు"ప్రతి ముద్ద వెనుక ఉన్న జీవరసాయన శాస్త్రం" అనే అంశంపై విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. జి.ఎస్. వి.ఆర్.కె. చౌదరి, నాణ్యత హామీ సమన్వయకర్త నైరైమతి, సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధ్యక్షురాలు డా. కె. అనురాధ ప్రారంభించారు. భారతీయ విద్యా భవన్ సైనిక్పురి కేంద్రం ఉపాధ్యక్షుడు ఎయిర్ కమోడోర్ (విరమణ) జె.ఎల్.ఎన్. శాస్త్రి, వి.ఎస్.ఎం. ప్రదర్శనను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులను ప్రోత్సహించారు.ప్రధాన లక్ష్యం విశేషాలు బయోరసాయనశాస్త్ర విభాగం 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ విజ్ఞాన ప్రదర్శనలో జీవ విజ్ఞానంలో వృత్తి అవకాశాలపై అవగాహన కల్పించడం, విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో అనువర్తిత పోషణ, ఆహార సాంకేతికత, జీవ విశ్లేషణ పద్ధతులు, రోగనిరోధక సాంకేతికత, శరీరశాస్త్రం, నానో సాంకేతికత, ఔషధ రూపకల్పన, అణు నిర్ధారణ పద్ధతులు, జీవసాంకేతిక సమాచార శాస్త్రం తదితర అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఆకట్టుకునేలా ప్రదర్శించబడ్డాయి అని అన్నారు.వివిధ విద్యాసంస్థలు హాజరు హైదరాబాద్ ప్రజా పాఠశాల, సెయింట్ ఆన్స్ గ్రామర్ స్కూల్, పల్లవి

మోడల్ పాఠశాల, ఆధ్యా విద్యాసంస్థల సమూహం, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, సెయింట్ మేరీస్, అరోరా డిగ్రీ పీజీ కళాశాల, లయోలా అకాడమీ, సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయ తదితర పాఠశాలలు, కళాశాలల నుండి మొత్తం 800 మంది విద్యార్థులు, 28 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. వృత్తి అవగాహ నప్రదర్శనలో భాగంగా స్థానిక పరిశోధనా సంస్థలు ఆటోమేటిక్ విశ్లేషణ పరికరాల వినియోగం, అయస్కాంత నానోకణాల తయారీ విధానాలను చూపించాయి. అదేవిధంగా వనరుల నిపుణులు వైద్య కోడింగ్ రంగంలో ఉన్న వృత్తి అవకాశాలపై విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు.పూర్వ విద్యార్థుల సందర్శ నకళాశాల పూర్వ విద్యార్థులు (10 మంది) ఈ ప్రదర్శనను సందర్శించి, పాల్గొన్న విద్యార్థులు, పీజీ విద్యార్థులతో ముచ్చటించి వారికి సూచనలు అందించారు.హైదరాబాద్ జంట నగరాల నుండి విద్యార్థులు చురుకైన భాగస్వామ్యంతో పాల్గొనడం వల్ల విజ్ఞాన ప్రదర్శన 2025 ఘనవిజయం సాధించిందని భవాన్స్ కళాశాల యాజమాన్యం పేర్కొంది.

రైతులకు యూరియా సరఫరా చేయాలి : సన్నీ రాపాక

వ్యవసాయ క్షేత్రంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న సన్నీ రాపాక

సరూర్‌నగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: అన్నదాతలకు సాధ్యమైనంత త్వరలో యూరియాను సరఫరా చేయాలని సామాజిక వేత్త, అక్షిత ఫౌండేషన్ ఛైర్మన్ సన్నీ రాపాక డిమాండ్ చేశారు. యూరియా కొరతను నిరసిస్తూ ఆయన వ్యవసాయ క్షేత్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసినా రైతుల్లో సంతోష లేదనీ యూరియా అందుబాటులో లేక అన్నదాతలు విలవిలలాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి యూరియ కొరతను నివారించి రైతులకు సరఫరా చేయాలని ఆయన కోరారు.

వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ రాఘవేంద్ర ,పోగుల రాంబాబు,కుటుంబం ప్రోత్సాహంతో అన్న ప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మీర్‌పేట్ కమిషనర్ నాగమణి

సహస్ర అర్చన, లడ్డూ పూజతో సందడిగా మారిన సైనిక్‌పురి గణేశ్ మండపం

నేరెడ్ మెట్ ఆగస్టు 30,ప్రభాతవార్త సైనిక్‌పురి వినోభా నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం పరిధిలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన గణేశ మండపంలో ఆదివారం విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.విఘ్నేశ్వరునికి సహస్ర అర్చన, సహస్ర లడ్డూ పూజ ఘనంగా జరగగా, అనంతరం శ్రీరామ భక్త బృందం గానార్చన చేసి భక్తులను భక్తి భావంలో ముంచెత్తింది. కార్యక్రమం అనంతరం ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిపారు.ఈ విశేష పూజా మహోత్సవంలో 600 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్థానిక భక్తుల ఉత్సాహం, ఆలయ కమిటీ సమన్వయంతో దేవాలయ పరిసరాలు ఆధ్యాత్మిక క్షేత్రంలా మారాయి. భక్తుల సమిష్టి శ్రద్ధ, స్వామి వారి కటాక్షంతో గణేశ మండపంలో నిర్వహించిన ఈ మహోత్సవం సజావుగా, విశేషంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి ఆగస్టు 30,ప్రభాతవార్త : మల్కాజిగిరి డివిజన్‌లో ఉన్న పలు గణేష్ మహారాజ్ మండపాలను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్‌తో కలిసి సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.గాంధీ పార్క్,కేశవ్ నగర్,బగత్ సింగ్ నగర్,ఓల్డ్ నేరెడ్మెట్,ఎల్ బి నగర్,బల్రామ్ నగర్,కృప ఆనంద్ అపార్ట్మెంట్,ఆనంద్ బాగ్,శ్రీధర్ ఎంక్లేవ్,విష్ణుపురి కాలనీ, విష్ణుపురి ఎక్సటెన్షన్,రాజీవ్ గాంధీ నగర్,బాలసరస్వతి నగర్, నర్సింహ రెడ్డి నగర్,మారుతి నగర్,మల్కాజ్గిరి చౌరస్తా,ఓల్డ్ మల్కాజ్గిరి,లక్ష్మీ సరస్వతి నగర్,దుర్గా నగర్ లలో పర్యటించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హన్మంత్ రావు,వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్,చిన్న యాదవ్,జనార్ధన్, బంటి,నవీన్,శ్రీకాంత్ ,హేమంత్, నరేష్ ,బిఆర్ఎస్ యువ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

తుర్కయంజాల్ ఆగస్టు 30, ప్రభాతవార్త తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ లో వడ్డెర వృత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశాన్నికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై శనివారం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 రిజర్వేషన్స్ అమలు చేయాలి డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు కామారెడ్డి లో జరిగిన బిసిలకు డిక్లేరేషన్ అమలు చేయాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై, గుట్టలపై పూర్తిహక్కులు కల్పించాలని అన్నారు. 50 సంవత్సరాల దాటిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు ఫించన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు లోన్లు ఇవ్వాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు కాంటాక్ట్ పనులలో ఎలాంటి ఇ ఎం డి లేకుండా పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు ఆధునిక పని ముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం సోషల్ మిడియా రాష్ట్ర కన్వీనర్ దేరంగుల రామకృష్ణ, రంగారెడ్డి జిల్లా నాయకులు నర్ర పాండు, వేముల మల్లేష్, దేరంగుల బాలకృష్ణ, గండికోట కృష్ణ, వరికుప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల పూజలందుకుంటున్న గణనాధుడు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి దంపతులు. చిత్రంలో మండప నిర్వాహకులు పంతులు కరుణాకం

సైదాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ ఇంద్రప్రస్త కాలనీలో టిటిడి మాజీ ఎక్స్ అఫిషియో సభ్యులు పంతులు కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి మండపాన్ని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి దంపతులు సందర్శించి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో వినాయక మండపాల వద్ద బన్నాల గీత పూజలు

ఉప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త : చిల్కానగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్, బీరప్పగడ్డ తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద శనివారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాద వితరణ చేశారు. వినాయక చవితి ఉత్సవాలు అనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నేతలు కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, మహమూద్, శ్యామ్ బాలు, గణేష్, మార్క శీను, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో ప్రతిష్టించుకున్న వినాయకుడి మెడలో బంగారం గొలుసు మార్చిపోయిన మహిళలు

తుర్కయంజాల్ ఆగస్టు 30(ప్రభాతవార్త) తుర్కయంజాల్ మాసబ్ చెరువులో గణేశుని నిమజ్జనం మెడలో ఐదు తులాల బంగారం గొలుసు తో పాటు విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.. ఆ తర్వాత గొలుసు కూడా మాసబ్ చెరువులో వేసామని లబోదిబోమన్న మహిళలు అక్కడ ఉన్న అధికారులు వేడుకోవడంతో వారు వినాయకులన్నిటిని వెలికి తీశారు.. అందులో మహిళల వినాయకుడు విగ్రహం కూడా లభించండం.. మెడలో వేసిన బంగారు గొలుసు మున్సిపాలిటీ సిబ్బంది డ్రైవర్ సహాయంతో చాణిక్యంతో వెంటనే స్పందించి జెసిబి సహాయంతో మున్సిపాలిటీ అధికారులు తిరిగి అప్పగించడం వల్ల మున్సిపాలిటీ సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలియజేశారు

నిరం